ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
శుక్రవారం 20 -12-2024
జనరల్


## టెన్త్ పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది.. పరీక్షలు ఎప్పటి నుంచి ఎప్పటివరకంటే..?



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 19:** తెలంగాణలోని 10వ తరగతి విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ గురువారం రిలీజైంది. మార్చి 21 నుంచి ఏప్రిల్4 వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షల నిర్వహణ జరగనుంది.మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్, 22న సెకండ్ లాంగ్వేజ్, 24న ఇంగ్లీష్, 26న మ్యాథ్స్, 28న ఫిజిక్స్, 29న బయోలజీ, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్ పరీక్షలు నిర్వహించనున్నారు.

డిప్యూటీ లీడరా? ఎమ్మెల్యేనా?.. మంత్రి, ఎమ్మెల్యే మధ్య వాడీవేడి సంభాషణ!.



2లో

అద్దె గర్భంతో పుట్టిన అరుదైన ఆవు దూడ.. చూసేందుకు ఎగబడుతున్న జనం..



3లో

ఫస్ట్ నైట్‌లో బీరు, గంజాయి కోరిన కొత్త పెళ్లికూతురు.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..



3లో

పార్లమెంట్ వద్ద ఉద్రిక్తత.. బీజేపీ ఎంపీని తోసేసిన రాహుల్ గాంధీ.. తలకు గాయం...



3లో

# తెలంగాణ పాలిటిక్స్‌లో అతిపెద్ద సంచలనం..

- కేటీఆర్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు..!
- ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏ1గా..
- మాజీమంత్రిని వదలని ఏసీబీ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 19:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై ఫోకస్ పెట్టింది. అందులో భాగంగానే ఫార్ములా ఈ-కార్ రేస్ నిధుల విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపించింది. ఈవిషయంలో మాజీ మంత్రి కేటీర్ సూత్రధారి అంటూ విమర్శలు కూడా చేసింది. ఈకేసు విషయంలోనే ఇప్పుడు ఏసీబీ రంగంలోకి దిగింది.కేసు నమోదు చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌ను ఈకేసులో ఏ1గా చేర్చింది. ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్,ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి పేరును చేర్చింది.ఈకేసులో కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.



**కేటీఆర్ పై కేసు..**

ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా- కార్ రేస్ విషయంలో ప్రభుత్వం అనుమతి లేకుండా గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కేటీఆర్ రూ.55కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఇందులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా చేర్చింది ఈ. అలాగే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఏ2గా బీఎల్ఎన్ రెడ్డిని ఏ3గా చేర్చింది. ఫార్ములా ఈ-కారు రేస్ నిధుల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని అందులో మాజీ మంత్రిదే కీలక పాత్ర ఉందని ఏసీబీ భావిస్తోంది. ఇందులో భాగంగానే దీనిపై నాలుగు సెక్షన్ల కింద నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసింది.ఏ1గా ఉన్న కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

**అరెస్ట్ తప్పదా..**

పీసీ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన ఏసీబీ.. కాపీలను నాంపల్లి ఏసీబీ కోర్టుకు పంపింది. ఫార్ములా ఈ కారు రేస్ వ్యవహారంపై కేటీఆర్‌కు నోటీసులు అందజేయాలని ప్రభుత్వం గవర్నర్ లేఖ ద్వారా అనుమతి కోరింది. దీనిపై తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో కేసు నమోదు చేసింది.ఒకటి రెండ్రోజుల్లో ఏసీబీ కేటీఆర్‌ను విచారణకు పిలిచే అవకాశం కనిపిస్తోంది.

**కేటీఆర్ కీలక నిర్ణయం**

నాలుగు నాన్ బెయిలబుల్ కేసుల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయడానికి సిద్ధమయ్యారు. ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో క్వాష్ పిటిషన్ వేయాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే న్యాయనిపుణులతో కేటీఆర్ చర్చలు జరిపారు. శుక్రవారం ఉదయం క్వాష్ పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఇదిలా ఉండగా.. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాల నేపథ్యంలో కేటీఆర్‌పై కేసు నమోదైంది. కేటీఆర్‌తో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్, చీఫ్ ఇంజనీర్‌నుపైనా కేసు నమోదైంది. త్వరలోనే వీరికి నోటీసులు సైతం జారీ చేయనున్నట్లు తెలుస్తోంది.




## ఫార్ములా ఈ- కార్ రేస్ కేసుపై కేటీఆర్ ఫస్ట్ రియాక్షన్..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 19:** ఫార్ములా ఈ రేస్ ఇష్యూపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు మూడు రోజులుగా తనపై కేస్ అని లీక్‌లు ఇస్తున్నారు.. నాలుగు గోడల మధ్య ఎందుకు.. అసెంబ్లీలో చర్చ పెట్టండి అని అడిగానన్నారు. ఈ క్రమంలో.. రేవంత్ రెడ్డికి లేఖ కూడా రాశానని కేటీఆర్ తెలిపారు. అయినా చర్చకు వచ్చే దమ్ము లేదు ప్రభుత్వానికి అని పేర్కొన్నారు. అసలు ఏమి జరిగిందో ప్రజలకు చెప్పాలని మీడియా సమావేశం పెట్టానన్నారు. హైదరాబాద్‌లో రేసింగ్ రావాలని చాలా ప్రయత్నాలు గతంలో జరిగాయి.. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఫార్ములా రేసింగ్ కోసం ఎంతో ప్రయత్నం చేశాడన్నారు. 2003 ప్రాంతంలో ఫార్ములా ఈ రేసింగ్ సీఈవోను కలిసి హైదరాబాద్ కు రావాలని అడిగారు.. చంద్రబాబు ఎన్నికల్లో ఓడిపోవడంతో హైదరాబాద్ రేసింగ్ రాలేదని తెలిపారు. అప్పట్లోనే గోపన్ పల్లిలో రేసింగ్ కోసం 500 ఎకరాలు సేకరించారని కేటీఆర్ పేర్కొన్నారు...ప్రభుత్వం సేకరించిన 500 ఎకరాల్లో రేవంత్ రెడ్డికి కూడా15 ఎకరాలు ఉందని కేటీఆర్ తెలిపారు.

అన్ని ప్రయత్నాలు చేసినా హైదరాబాద్‌కు రేసింగ్ రాలేదని చెప్పారు. మన దేశంలో కూడా ఈ రేసింగ్ రావడం కోసం ఎంతో అడిగారు.. ఉత్తరప్రదేశ్‌లో 2009, 10, 11లో రేసింగ్ జరిగిందన్నారు. అందుకోసం యూపీలో 1500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు.. ఈ రేసింగ్ కోసం దేశంలో ఒక ట్రెండ్ స్టార్ట్ అయింది.. ఇక ఈ రేసింగ్ కోసం ఎలక్ట్రికల్ వాహనాలు వచ్చాయన్నారు. 2014లో తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాము కూడా ఈ ఎలక్ట్రికల్ వాహనాలు తీసుకు రావాలని ప్లాన్ చేశామని తెలిపారు. ఆటోమొబిల్ రంగంలో తెలంగాణను నెంబర్ వన్ గా చేయాలి అనుకున్నామని కేటీఆర్ తెలిపారు.

## ఓఆర్ఆర్ టెంటర్లపై సిట్ విచారణ.. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 19:** కాంగ్రెస్ నిర్ణయాల వల్లే రాష్ట్రానికి 65 శాతం ఆదాయం వస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయంగా హైదరాబాద్ రాణించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయాల్సిన పనులన్నీ చేస్తోందని తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల పై చాలా కాలంగా చర్చ జరుగుతోందని.. కొంతమందికి లబ్ధి చేకూర్చడానికే టెండర్లు కట్టబెట్టారని అన్నారు. అంతేకాదు.. ఓఆర్ఆర్ టెండర్లపై సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హరీష్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు.

విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేస్తామని అన్నారు. ఎన్నికల ముంగిట ఓఆర్ఆర్‌ను 30 ఏళ్ల పాటు లీజ్‌కు ఇవ్వటంపై రాష్ట్రంలో తీవ్ర చర్చ జరిగింది. వైఎస్ఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్ర ముఖ చిత్రమే మారిపోయింది. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం వల్ల రాష్ట్ర ఆదాయం పెరిగింది. కాంగ్రెస్ తీసుకున్న విధానపరమైన నిర్ణయాల వల్లే ఆదాయం పెరిగింది. రాష్ట్ర బడ్జెట్ రూ.2 లక్షల కోట్లకు పైగా పెరిగిందంటే.. కాంగ్రెస్ నిర్ణయాలే కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు ఓఆర్ఆర్ టెండర్లపై తాను విచారణ కోరలేదని.. అయినా స్వాగతిస్తున్నానని హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు.

# టీజీఐసీకి భూముల బదిలీపై అసెంబ్లీలో రచ్చ..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 19:** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి కంచ గచ్చిబౌలి భూములు 400ఎకరాల భూములను ఎకరాకు 75కోట్ల చొప్పున టీజీఐసీకి బదిలీ చేయడం.. మర్చంట్ బ్యాంకర్ కు 3శాతంకమిషన్ ఇచ్చేందుకు సిద్ధపడిందన్న ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలపై అసెంబ్లీ లో రచ్చ రేగింది. ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలు, మంత్రుల ప్రతిస్పందనలతో సభ వేడెక్కింది. రాష్ట్ర అప్పులపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అప్పులపై బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎఫ్ఆర్బీఎం నిబంధనలను అతిక్రమిస్తూ అడ్డగోలుగా అప్పులు చేస్తుందన్నారు. 1లక్ష 27వేలు కోట్లు అప్పు తీసుకున్నామని డిప్యూటీ సీఎం భట్టి, 64కోట్లు అప్పు తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డిలు భిన్నమైన ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. భూములను అమ్మి మరి రుణాలు తెస్తున్నారని, కంచ గచ్చిబౌలి భూములు 400ఎకరాలను టీజీఐసీకి బదిలీ చేశారని ఆరోపించారు. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు



స్పందిస్తూ యూపీ ప్రభుత్వం కూడా ఈ రకంగా భూముల బదలాయింపు, తాకట్టు పెట్టిందన్నారు. శ్రీధర్ బాబు వ్యాఖ్యలను ఖండించిన మహేశ్వర్ రెడ్డి మీలా యూపీ ప్రభుత్వం భూములను అమ్మకానికి పెట్టలేదన్నారు. ప్రభుత్వం కేవలం కమిషన్లు వచ్చే పనులకే అప్పుల, ఆదాయ నిధులు ఖర్చు చేస్తు రాష్ట్ర సంపదను కాంట్రాక్టర్లకు దోచుపెడుతుందన్నారు. కేటీఆర్ జోక్యం చేసుకుంటూ మంత్రి శ్రీధర్ బాబు ఈ రకంగా శాసన సభను, ప్రజలను తప్పుదోవ పట్టించడం సరైందికాదన్నారు. కంచ గచ్చిబౌలి భూములు 400ఎకరాల భూములను అమ్మినట్లుగా ప్రభుత్వం ఇచ్చిన జీవో ఎంఎస్.54విడుదల చేశారని, సర్వే నెంబర్ 25లోని భూములను ఐటీ డెవలప్మెంట్ కోసం బదిలీ చేసిందని

మిగతా 2లో

## రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మాన నోటీసు తిరస్కరణ..! కారణమేందంటే ..!



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 19:** రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్‌పై ప్రతిపక్ష ఇండియా కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని సభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ తిరస్కరించినట్లుగా సమాచారం. జగ్‌దీప్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్ష నేతలను ఆయన లక్ష్యంగా చేసుకుంటున్నారని ఇండియా కూటమి నేతలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. అయితే అవిశ్వాస తీర్మానానికి 14 రోజుల ముందు నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ శీతాకాల సమావేశాల ముగింపునకు కేవలం 10 రోజుల సమమయే ఉంది. దీంతో ప్రతిపక్ష కూటమి ఇచ్చిన

మిగతా 2లో

## రాహుల్ గాంధీపై "హత్యాయత్నం కేసు'.. కాంగ్రెస్ కుట్ర ఆరోపణ..



2లో

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## అమిత్ షాపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కేసు పెట్టాలి: కేవీపీఎస్




**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 19:** రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు అతనిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ నగర నాయకులు ఎం.మహేందర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అందుకు నిరసనగా అంబర్ పేట కేవీపీఎస్ అంబర్ పేట్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో అంబర్ పేట తిలక్ నగర్ చౌరస్తా లో అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.కేవీపీఎస్ నాయకులు బి.సుబ్బారావు, జి.రాములు,అర్జున్, జనార్ధన్, మహదేవ్, కిషన్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు..



# డిప్యూటీ లీడరా? ఎమ్మెల్యేనా?..
# మంత్రి, ఎమ్మెల్యే మధ్య వాడీవేడి సంభాషణ!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 19:** శాసనసభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మధ్య వాడీవేడి సంభాషణ జరిగింది. క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి.. మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని హరీశ్ రావు ప్రశ్నించారు. మంత్రులే ప్రశ్నలు అడిగితే.. ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందన్నారు. అందుకు కోమటిరెడ్డి ఘాటుగా స్పందించారు. హరీశ్ రావు బీఆర్ఎస్‌కు డిప్యూటీ లీడరా?, ఎమ్మెల్యేనా?.. ఏ హెూదాతో మాట్లాడుతున్నారు?, ఆయనకు ప్రశ్నించే హక్కు లేదన్నారు. ప్రతిపక్ష నేత ఏడాదిగా సభకు రాకపోవడం తెలంగాణ ప్రజలను అవమానపరచడమే అని కోమటిరెడ్డి అన్నారు.క్వశ్చన్ అవర్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ%ౌ% 'నల్గొండ జిల్లాలోని ప్రజలు ఓ వైపు ఫ్లోరైడ్, మరోవైపు మూసీ మురుగు నీటితో ప్రజలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 70 శాతం పూర్తి చేసిన ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ సభలో ఒక మంత్రి లేచి.. మరో మంత్రిని ప్రశ్నించే పరిస్థితి ఉండకూడదన్నారు. ఇలా ప్రశ్నలు అడిగేందుకు అవకాశమిస్తే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందని, కొత్త సంస్కృతిని సభలో తీసుకురావద్దని స్పీకర్ స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కోరారు. ఉమ్మడి రాష్ట్రాన్ని ఎక్కువకాలం పాలించింది కాంగ్రెస్ పార్టీనే అని, తమ ప్రభుత్వ హయాంలో ఎస్సారెస్పీ స్టేజ్-2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు అందించామని హరీశ్ రావు చెప్పారు. దీనిపై చర్చ పెట్టండి.. ఎవరేం చేశారో చర్చిద్దామని సవాల్ విసిరారు. గతంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారని, ఆయన హయాంలోనే మూసీ ఈవిధంగా తయారైందని హరీశ్‌రావు సెటైర్లు వేశారు.

# చీకటి తర్వాత వెలుగు కూడా వస్తుంది..
# ఎవరికి ఏ కష్టం వచ్చినా నావైపు చూడండి..



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 19**: వరుసగా వివిధ జిల్లాల నేతలు, ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేస్తున్నారు.. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తున్నారు.. గురువారం అనంతపురం జిల్లా నేతలతో వైఎస్ జగన్ సమావేశం ముగిసింది.. ఈ సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు వైఎస్ జగన్.. ఆరు నెలలు తిరక్కముందే చంద్రబాబు ప్రభుత్వంమీద తీవ్ర వ్యతిరేకత ఉంది.. ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వంమీదా లేదన్న ఆయన.. చంద్రబాబుని నమ్మడమంటే.. చంద్రముఖిని లేపడమే, పులినోట్లో తలపెట్టడమే అని ఆరోజు చెప్పాను.. దాన్ని ఇవాళ చంద్రబాబు నిజం చేస్తున్నారంటూ మండిపడ్డారు.. జగన్ పలావ్ పెట్టాడు.. చంద్రబాబు బిర్యానీ పెడతానన్నాడు.. కానీ, ఇప్పుడు పలావ్ పోయింది.. బిర్యానీ కూడా పోయిందని వ్యాఖ్యానించారు.. ఆరునెలల్లోనే వేల కోట్లకుపైగా భారాన్ని ప్రజలపై కరెంటు ఛార్జీల రూపంలో వేశారని విమర్శించారు జగన్..

## రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మాన నోటీసు తిరస్కరణ..! కారణమేందంటే ..!

నోటీసును డిప్యూటీ ఛైర్మన్ తిరస్కరించారు. రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని.. ప్రతిపక్ష నేతలకు మాత్రం పాఠాలు చెబుతున్నారని ప్రతిపక్షాలు ధ్వజమెత్తాయి. దీంతో ఇండియా కూటమి నేతలు ఆయనపై అవిశ్వాస తీర్మానానికి పూనుకున్నాయి. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన తీర్మానానికి ఇండియా కూటమిలోని పార్టీలన్నీ సంతకాలు చేశాయి. దాదాపు 50 మందికి పైగా ఎంపీలు సంతకాలు చేసి నోటీసు ఇచ్చారు. అయితే శీతాకాల సమావేశాల్లో మరో 10 రోజుల్లో ముగుస్తున్నాయి. అంటే నోటీసుకు ముందు కనీసం 14 రోజుల సమయం ఉండాలి. కేవలం 10 రోజుల సమయమే ఉండడంతో నోటీసును డిప్యూటీ ఛైర్మన్ తిరస్కరించారు.

## రాహుల్ గాంధీపై "హత్యాయత్నం కేసు'..
# కాంగ్రెస్ కుట్ర ఆరోపణ..

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 19:** రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీలు "హత్యాయత్నం" కేసు పెట్టారు. మరోవైపు కాంగ్రెస్ కూడా బీజేపీ ఎంపీలపై కుట్ర, దుష్ప్రవర్తన కేసులను పెట్టింది. అమిత్ షా 'అంబేద్కర్' వ్యాఖ్యలపై గురువారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్, బీజేపీల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ ఎంపీ ప్రతాప్ సారంగిపై రాహుల్ గాంధీ దాడి చేసినట్లు బీజేపీ ఆరోపించింది. ఈ మేరకు బీజేపీ ఎంపీలు అనురాగ్ ఠాకూర్ నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై దాడి, దాడికి ప్రేరేపించడం వంటి ఆరోపణలతో ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ వెలుపల ఠాకూర్ మాట్లాడుతూ, "మేము బీఎన్ఎస్ సెక్షన్ 109, 115, 117, 125, 131, 351, సెక్షన్ 109 హత్యాయత్నం, సెక్షన్ 117 స్వచ్ఛందంగా గాయపరచడం వంటి కింద ఫిర్యాదు చేసాము." అని తెలిపారు.

దాడిలో ఎంపీ సారంగితో పాటు మరో బీజేపీ ఎంపీ ముఖేష్ రాజ్‌పుత్ గాయపడ్డారని బీజేపీ వెల్లడించింది. ఇద్దరి తలలకు గాయాలు కావడంతో రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రి ఐసీయూలో చేర్చారు. ఇదిలా ఉంటే, కాంగ్రెస్ కూడా ప్రతిగా ఫిర్యాదు చేసింది. మహిళా ఎంపీలతో సహా కాంగ్రెస్ ఎంపీల బృందం పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో కౌంటర్ ఫిర్యాదు నమోదు చేసింది. కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ ఈ సంఘటన వెనక కుట్ర ఉందని ఆరోపించారు. ఒక దళిత నాయకుడిని దుర్భాషలాడారని మల్లికార్జున ఖర్గే అన్నారు.

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..
# వాటికి లైన్ క్లియర్..



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 19:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్రపడింది.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి కొలుసు పార్థసారథి.. కేబినెట్ నిర్ణయాలను వివరించారు.. జల్ జీవన్ మిషన్ పథకం అమలు జరగకపోవడం గత ప్రభుత్వం చేసిన నష్టానికి ఉదాహరణగా పేర్కొన్న ఆయన.. లక్ష నుంచి లక్షన్నరకి ప్రతిపాదనలు పంపించాయి కేరళ లాంటి చిన్న రాష్ట్రాలు సైతం జలజీవన్ మిషన్ కి.. కానీ, పరిశుభ్రమైన నీటికి లక్షలాది ప్రజలు దూరమయ్యారని తెలిపారు.. అయితే, 25 శాతం కంటే తక్కువ పనులు 11,400 కోట్లు.. వాటికి రీటెండరింగ్ జరుగుతుంది.. వాటికి కేబినెట్ అనుమతి మంజూరు చేసిందన్నారు.. డోన్, ఉత్థానం, పులివెందులలో పనులు ప్రారంభించడానికి అనుమతులు ఇచ్చింది.. స్థిరమైన నీటి వనరులు వినియోగం ద్వారా త్రాగునీటి వసతి ఇవ్వాలన్నది జల్ జీవన్ మిషన్ ఉద్దేశం అన్నారు..

## అంబర్ పేటలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 19:** అంబర్ పేట నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. గురువారం అంబర్ పేట డివిజన్ బాపునగర్ లో ఆ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధికార ప్రతినిధి ఓ. వెంకటేశ్ చౌదిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర నాయకులు బక్కని నరసింహ, పిన్నపనేని సాయిబాబా తదితరులు హాజరై.. స్థానికులకు టీడీపీ సభ్యత్వాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహగౌడ్, సత్యనారాయణ, కిరణ్, బాను, యాదగిరిగౌడ్, నర్సింహ్మాచారి తదితరులు ఉన్నారు.

# రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ..
# టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 19:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. అదానీ వ్యవహారంలో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని, ఢిల్లీలో అదానీ తో పోరాటం అంటూ మీరంటే.. తెలంగాణలో ప్రభుత్వం దోస్తీ చేస్తోందన్న కేటీఆర్ తన లేఖలో రాసుకొచ్చారు. కాగా రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాయడంపైమ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఎటాక్ ప్రారంభించారు. అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ స్టాండ్ ఏంటో చెప్పాలి. మేం ఇచ్చిన రూ.100 కోట్లను రీఫండ్ చేశాం. చట్టబద్ధంగా చేసే ఏ ఒక్క పనికి ఆటంకం ఉండదని.. రాహుల్‌గాంధీ కూడా చెప్పాడు. అదానీకి వ్యతిరేకంగా మాట్లాడే ధైర్యం బీఆర్ఎస్ కు లేదు. రాజ్యసభలో బీఆర్ఎస్ స్టాండ్ ఏంటో చెప్పాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కేటీఆర్ ను డిమాండ్ చేశారు.

# టీజీఐసీకి భూముల బదిలీపై అసెంబ్లీలో రచ్చ..!

జీవో కాపీని చదివి వినిపించారు. యూపీ ప్రభుత్వం తప్పు చేస్తే మీరు తప్పు చేస్తరా అని కేటీఆర్ ప్రశ్నించారు. నాకు ఇప్పుడే మా ఎమ్మెల్యేల ద్వార ఫార్ములా ఈ రేసు పై నాపై కేసు నమోదు చేశారని తెలిసిందని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే అసెంబ్లీలో దీనిపై చర్చ పెట్టాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కూడా అప్పులు చేసిందన్నారు. రాష్ట్రాన్ని నడిపించడంలో ప్రభుత్వాలు అప్పులు, సర్దుబాట్లుతో ముందుకేళ్లడం సహజమేనన్నారు. జీఎస్టీలో కేంద్రానికి అధిక మొత్తం వెలుతుందని, కేంద్రం నుంచి నిధుల కోసం కాళ్లరిగేలా ఢిల్లీ చుట్టు తిరిగినా కేంద్రం నిధులివ్వడం లేదన్నారు. మహేశ్వర్ రెడ్డి ప్రతిస్పందిస్తూ తెలంగాణకు కేంద్రం 6లక్షల కోట్ల నిధులు ఇచ్చిందన్న సంగతి మరువరాదన్నారు.

# అంబర్ పేట డివిజన్ బీజేపీ బూత్ కమిటీ ఏర్పాటు



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 19: బీజేపీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా గురువారం అంబర్ పేట నియోజకవర్గం అంబర్ పేట డివిజన్ 153 పోలింగ్ బూత్ కమిటీని ఏర్పాటు చేశారు. గురువారం అంబర్ పేట డివిజన్ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి కన్న రమేష్ యాదవ్, ఈ పార్టీ డివిజన్ అధ్యక్షులు దాసోజు నాగభూషణం చారి, యశ్వంత్ తదితరులు బూత్ కమిటీని ఎన్నుకున్నారు. ప్రేమ్ నగర్ స్థానిక బూత్ కోఆర్డినేటర్ గా జూలూరు తిరుపతి గుప్తా, అధ్యక్షులుగా ఎస్.సంతోష్ కుమార్ చారి, ప్రధాన కార్యదర్శులుగా ప్రవీణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యులుగా శేఖర్, శంకర్,సాయిబాబా, నాగలక్ష్మి, దివ్య, ఉమా, బాబురావు, రాజ్ కుమార్ తదితరులను ఎన్నుకున్నారు.

# కేటీఆర్‌పై నాన్ బెయిలబుల్ కేసు..
# స్పందించిన హరీష్ రావు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 19:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నమోదైన కేసులపై ఆ పార్టీ కీలక నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు స్పందించారు. గురువారం ఆయన అసెంబ్లీ లో మాట్లాడారు. కేటీఆర్‌పై కేసు నమోదును ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం కోసం పనిచేస్తే కేసు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా ప్రవర్తిస్తోందని అన్నారు.ఫార్ములా వన్ పై అసెంబ్లీలో చర్చ పెట్టాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

జాతీయ, అంతర్జాతీయ, క్రైమ్, వైరల్ న్యూస్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS


Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శుక్రవారం 20 -12-2024



# భారీ నష్టాలతో ముగిసిన మార్కెట్లు




**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, డిసెంబర్ 19:.**దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలు మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. గురువారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 964 పాయింట్లు కోల్పోయి 79,218కి దిగజారింది. నిఫ్టీ 247 పాయింట్లు నష్టపోయి 23,951కి పడిపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ గెయినర్స్: సన్ ఫార్మా (1.32%), హిందుస్థాన్ యూనిలీవర్ (0.11%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (0.09%).టాప్ లూజర్స్:బజాజ్ ఫిన్ సర్వ్ (-2.50%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (-2.33%), ఏసియన్ పెయింట్స్ (-2.25%), బజాజ్ ఫైనాన్స్ (-2.25%), ఐసీఐసీఐ బ్యాంక్ (-1.83%).

## పాకిస్తాన్ 'మిస్సైల్' మిషన్‌కు షాక్.. ఆ నాలుగు కంపెనీలపై అమెరికా ఆంక్షలు




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 19:.**లాంగ్ రేంజ్ బాలిస్టిక్ మిస్సైళ్ల అభివృద్ధిలో నిమగ్నమైన పాకిస్తాన్‌కు భారీ షాక్ తగిలింది. ఈ మిస్సైళ్ల తయారీలో పాకిస్తాన్ రక్షణ శాఖకు సహకరిస్తున్న నాలుగు పాకిస్తానీ కంపెనీలపై ఆంక్షలను విధిస్తున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూమిల్లర్ ప్రకటించారు. అమెరికా ఆంక్షలను ఎదుర్కోనున్న పాక్ కంపెనీల జాబితాలో అక్తర్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అఫిలియేట్స్ ఇంటర్నేషనల్, రాక్‌సైడ్ ఎంటర్‌ప్రైజెస్, నేషనల్ డెవలప్‌మెంట్ కాంప్లెక్స్ (ఎన్‌డీసీ) ఉన్నాయన్నారు. నేషనల్ డెవలప్‌మెంట్ కాంప్లెక్స్ అనేది పాక్ ప్రభుత్వ రంగ సంస్థ అని తెలిపారు."అక్తర్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, అఫిలియేట్స్ ఇంటర్నేషనల్, రాక్‌సైడ్ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీలు కరాచీ కేంద్రంగా పనిచేస్తున్నాయి. క్షిపణుల ప్రయోగానికి వినియోగించే వాహనాల ఛాసిస్‌లు, ఇతరత్రా పరికరాలను ఆ మూడు కంపెనీల నుంచి ఎన్‌డీసీ కొనుగోలు చేస్తోంది" అని మాథ్యూమిల్లర్ వివరించారు. పాకిస్తాన్‌కు చెందిన షాహిన్ లాంగ్ రేంజ్ క్షిపణుల తయారీలో ఎన్‌డీసీ సంస్థే కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సామూహిక జనహనన ఆయుధాలను ఎన్‌డీసీ వ్యాప్తి చేస్తోందన్నారు. ఎన్‌డీసీ కంపెనీలో తయారయ్యే మిస్సైళ్లకు సంబంధించిన కొన్ని పరికరాలను అక్తర్ అండ్ సన్స్, అఫిలియేట్ ఇంటర్నేషనల్ కంపెనీలు సప్లై చేస్తున్నాయని ఆయన తెలిపారు. అమెరికా ఆంక్షలపై పాక్ తీవ్రంగా స్పందించింది. "అమెరికా నిర్ణయం దురదృష్టకరం. ఇది పక్షపాతంతో కూడుకున్న నిర్ణయం. సైనికపరమైన అసమానతలను సృష్టిస్తే ప్రాంతీయంగా అస్థిరత తలెత్తుతుంది" అని పాకిస్తాన్ తెలిపింది.

## ఫస్ట్ నైట్‌లో బీరు, గంజాయి కోరిన కొత్త పెళ్లికూతురు.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 19:.**ఉత్తర్ ప్రదేశ్‌లో కొత్తగా పెళ్లయిన వ్యక్తికి "ఫస్ట్ నైట్"లో షాక్ తగిలింది. కొత్త పెళ్లికూతురు తొలి రాత్రి బీరు, గంజాయి, మేక మాంసం కోరడంతో ఈ విషయం పోలీస్ స్టేషన్‌కి చేరింది. తొలి రాత్రి " ముహ్ దిఖాయ్" ఆచారంలో వధువు బీరు కావాలని కోరింది. దీంతో భర్త ఒకింత ఆశ్చర్యపోయినప్పటికీ, ఆమె బీరు ఇచ్చేందుకు సిద్ధపడ్డాడు. ఆ తర్వాత గంజాయి, మేక మాంసం అడగడంతో షాక్ అయ్యాడు. వధువు మత్తు పదార్థాలు అడగడంతో తట్టుకోలేని వరుడి కుటుంబ సభ్యులు ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇరువర్గాల వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. వధువు థర్డ్ జెండర్ అని, ఆడది కాదని భర్త కుటుంబీకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అయితే, ఈ విషయంపై ఫిర్యాదు చేయలేదు. దీనిని కుటుంబ పంచాయతీలో పరిష్కరించుకోవాలని భావించారు.

## జమిలిపై జేపీసీ ఏర్పాటు.. ప్రియాంక సహా 31 ఎంపీలకు చోటు



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 19:**వన్ నేషన్ వన్ ఎలక్షన్ కోసం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును సమీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం జాయింట్ పార్లమెంటరీ కమిటీ బుధవారం ఏర్పాటు చేసింది. బీజేపీ ఎంపీ పీపీ చౌదరి చైర్మన్‌గా ఏర్పాటు చేసిన ఈ ప్యానెల్‌లో 31 మంది ఎంపీలకు చోటు కల్పించగా.. లోక్ సభ నుంచి 21, రాజ్యసభ నుంచి 10 మందికి ప్రాతినిధ్యం దక్కింది. కాంగ్రెస్ తరఫున ప్రియాంక గాంధీ , మనీష్ తివారీ, సుఖ్‌దేవ్ భగత్‌సింగ్‌లు ఎంపికయ్యారు. ఇక, బీజేపీ నుంచి10 మంది ఎంపీలు ఉండగా, తృణమూల్ కాంగ్రెస్ నుంచి కళ్యాణ్ బెనర్జీకి చోటు కల్పించారు. వచ్చే ఏడాది జరగనున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల చివరి వారంలో జేపీసీ తన నివేదికను సభకు అందజేయనున్నట్టు పార్లమెంటరీ వర్గాలు తెలిపాయి.

**31 మంది సభ్యులు వీరే**


జేపీసీలో నియామకమైన 21 మంది లోక్ సభ సభ్యుల్లో పీపీ చౌదరి, సీఎం రమేష్, బన్సూరి స్వరాజ్, పర్షోత్తంభాయ్ రూపాలా, అనురాగ్ సింగ్ ఠాకూర్, విష్ణు దయాళ్ రామ్, భర్తృహరి మహతాబ్, సంబిత్ పాత్ర, అనిల్ బలుని, విష్ణు దత్ శర్మ, ప్రియాంక గాంధీ, మనీష్ తివారీ, సుఖదేయో భగత్, ధర్మేంద్ర యాదవ్, కళ్యాణ్ బెనర్జీ, టీఎం సెల్వగణపతి, సుప్రియా సూలే, జీఎం హర్ష బాలయోగి, శ్రీకాంత్ ఏకనాథ్ షిండే, చందన్ చౌహాన్, బాలశౌరి వల్లభనేనిలు ఉన్నారు. రాజ్యసభ నుంచి పది మంది ఎంపీలు ఉండగా వారి పేర్లను ఇంకా ప్రకటించలేదు.

# క్రైమ్ సిన్మాను మించిన లవ్ స్టోరీ..! ప్లాన్ బెడిసి కొట్టడంతో కటాలపాలైన ప్రేమ జంట




**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, డిసెంబర్ 19:** ఇటీవల సూపర్ హిట్ కొట్టిన బేబీ చిత్రంలో సన్నివేశాలను ఏమాత్రం తీసిపోకుండా కాపీ కొట్టి నిజ జీవితంలో కూడా ఓ బేబీ అవతారం ఎత్తింది ఓ యువతి. ఒకరికి తెలియకుండా మరొకరితో మాట్లాడుతూ ఇద్దరితో ప్రేమాయణం నడిపింది. విషయం తెలిసిన మొదటి ప్రియుడు.. యువతిని నిలదీయడంతో తప్పును కప్పి పుచ్చుకునేందుకు కొత్త నాటకం మొదలుపెట్టింది. తాను ప్రేమించడం లేదని, అతడే వేధిస్తున్నాడని చెప్పి, రెండో ప్రియుడితో కలసి మొదటి ప్రియుడిపై దాడికి కుట్ర చేసింది. ఈ దారుణ ఘటన కర్నూలు జిల్లాలో చోటు చేసుకుంది.కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం గాజులదిన్నె దగ్గర ఉన్న కాలువ పక్కన అరవింద్ అనే యువకుడిపై జరిగిన దాడిలో పోలీస్ విచారణలో ఊహించని నిజాలు బయటకు వచ్చాయి. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన అరవింద్ ప్రస్తుతం డిగ్రీ చదువుతున్నాడు. తాను ఇంటర్ చదివే కళాశాలలో తన క్లాస్ మెంట్ అయినా ప్రియాంక అనే అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. ఇద్దరు కొన్ని రోజులు ప్రేమాయణం సాగడంతో ఇంట్లో పెద్దలకు తెలియడంతో ఇద్దరిని మందలించారు. అప్పటి నుండి ఇద్దరు దూరంగా ఉన్నారు.ఇంటర్ చదువు పూర్తి అయినా ప్రియాంక ఎమ్మిగనూరు పట్టణానికి సమీపంలో ఉన్న ఓ ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో చేరింది. ప్రస్తుతం ఇంజనీరింగ్ రెండవ రెండవ సంవత్సరం చదువుతూ, తన క్లాస్ మెంట్ అయిన భరత్ అనే యువకుడితో మరోసారి ప్రేమాయణం కొనసాగించింది యువతి. ఇంతలో ప్రియాంకకు ఒకరోజు మొదటి ప్రియుడు అరవింద్ కనిపించడంతో అతనితో మరోసారి యవ్వారం మొదలుపెట్టింది.ఇటు మొదటి ప్రియుడుతో కూడా ప్రేమాయణం కొనసాగించింది. ఇలా ఒకరికి తెలియకుండా ఒకరితో ప్రేమాయణం కొనసాగిస్తుండగా, అనుమానం వచ్చిన రెండో ప్రియుడు ప్రియాంకను నిలదీయడంతో తాను చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు, మొదటి ప్రియుడు అరవింద్ తనను వేధిస్తున్నాడని, రెండవ ప్రియుడు భరత్ దగ్గర నమ్మించింది. విషయం తెలుసుకున్న భరత్ ఆగ్రహంతో అరవింద్ కావాలా నేను కావాలా తేల్చుకొని చెప్పడంతో, నాకు నువ్వే కావాలి అరవింద్ వద్దు, అరవింద్ వేధింపుల నుండి నన్ను కాపాడని ప్రియాంక చెప్పింది. ఈక్రమంలో రెండో ప్రియుడు భారత్ తో కలసి మొదటి ప్రియుడు అరవింద్‌పై దాడికి కుట్ర పన్నారు. రెండు రోజులు ముందుగానే గాజులదిన్నె ప్రాజెక్టు వద్దకు ప్రియాంక వచ్చి రెక్కీ నిర్వహించుకుని వెళ్లింది. మంగళవారం అరవింద్‌ను గాజులదిన్నె ప్రాజెక్టు వద్దకు తీసుకెళ్లింది. ఇదే విషయాన్ని ఫోన్‌లో మెసేజ్ ద్వారా ఎప్పటికప్పుడు రెండవ ప్రియుడు భారత్‌కు ప్రియాంక సమాచారం ఇచ్చింది. అతడు తన స్నేహితులు కుమార స్వామి, ప్రశాంత్ కుమార్, రామాంజనేయులుతో కలిసి వేటకొడవళ్లతో అక్కడికి చేరుకుని అరవింద్‌పై దాడి చేశారు. ఈ ఘటన తర్వాత యువతి అక్కడి నుంచి పారిపోయింది. అరవింద్ కేకలు వేయడంతో చుట్టుపక్కల రైతులు కాపాడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా విచారణలో యువతిదే పక్కా ప్లాన్ అని తెలిసి పోలీసులు అవాక్కయ్యారు. నిందితులను పట్టుకుని రిమాండ్‌కు తరలిస్తున్నట్టు సీఐ గంగాధర్ తెలిపారు.

# కాలజ్ఞానంలో చెప్పింది నిజమేనా.. పిల్లి రూపంలో రెండు కుక్కపిల్లలకు జన్మనిచ్చిన కుక్క.. ఎగబడుతున్న జనం.



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 19:.**మధ్యప్రదేశ్‌లోని రేవాలో ఓ వింత సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇక్కడ ఒక ఆడ కుక్క మూడు కుక్కపిల్లలకు జన్మనిచ్చింది. వాటిలో రెండు సరిగ్గా పిల్లి పిల్లల్లా ఉన్నాయి. వాటిని చూసిన వారు ఎవరూ కుక్కపిల్లలు అని అనలేరు. ఈ కుక్కపిల్లలను చూసేందుకు గ్రామంలో జనం పోటెత్తారు. దీనికి సంబంధించిన వీడియో కూడా వైరల్‌గా మారింది.విషయం గోవింద్‌గఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంతి తోలాలో చోటు చేసుకుంది. ఇక్కడ ఆడ కుక్క ఇటీవల మూడు కుక్కపిల్లలకు జన్మనిచ్చింది. మూడు కుక్కపిల్లల్లో రెండు పిల్లి పిల్లల్లా కనిపించడంతో జనాలు ఆశ్చర్యపోయారు. కుక్క అనుకోకుండా పిల్లి పిల్లలను ఎక్కడి నుంచో ఎత్తుకు తెచ్చి ఉంటుందని మొదట్లో అనుకున్నారు. అయితే ఆడ కుక్క వాటిని సంరక్షిస్తున్న తీరు.. ఆ ముగ్గురూ తన కుక్క పిల్లలే అని అందరికి అనిపిస్తుంది.ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. ఈ కుక్కపిల్లల వాయిస్ కూడా పిల్లి పిల్లలను పోలి ఉంటుంది. రాంపాల్ పటేల్ పెంపుడు కుక్క ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చినట్లు సమాచారం. అందులో ఒకటి కుక్కలాంటి పిల్ల. అందులో ఇద్దరు పిల్లలు సరిగ్గా పిల్లి పిల్లల్లా ఉన్నారు. వాటి కదలికలు, శబ్దాలు అన్నీ పిల్లుల లాగా ఉంటాయి. కుక్కలా ఉన్న ఆ చిన్న కుక్క పిల్ల కళ్లు ఇంకా తెరవలేదు. కాగా పిల్లిలా కనిపించే చిన్న కుక్క పిల్లల కళ్లు తెరుచుకున్నాయి. తల్లి కూడా ముగ్గురు పిల్లలను సమానంగా ప్రేమిస్తుంది. వాటిని సమానంగా చూసుకుంటుంది. ఆడ కుక్క తన మూడు కుక్క పిల్లలను ప్రేమగా నోటిలో కరిచి పట్టుకుంటుంది. మూడింటికి కలిపి తన పాలిస్తుంది. తన పిల్లల దగ్గరకు ఎవరినీ రానివ్వడం లేదు. ఎవరైనా ఆ కుక్క పిల్లలని పట్టుకోవడానికి ప్రయత్నిస్తే వారిపై దాడి చేయడానికి పరిగెత్తుతుంది. ఈ అద్భుతాన్ని చూసేందుకు గ్రామ ప్రజలు క్యూలు కడుతున్నారు. పిల్లిలాంటి కుక్క పిలల్ని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు.

# అద్దె గర్భంతో పుట్టిన అరుదైన ఆవు దూడ.. చూసేందుకు ఎగబడుతున్న జనం



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 19:. అద్దె గర్భంతో పిల్లలు పుట్టడం ఇటీవల మనం తరుచూ చూస్తూనే ఉన్నాం. సెలబ్రెటీలలో అయితే సర్వసాధారణంగా మారింది. అయితే అదే తరహా అద్దె గర్భం ద్వారా ఒక సంకర జాతి ఆవు అరుదైన గిర్ జాతి ఆవుకు జన్మనిచ్చిన ఘటన విజయనగరం జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని రామభద్రాపురం మండలం జగన్నాథపురం లో ఈ ఏడాది మార్చి 9 న గిర్ జాతి ఆవు పిండాన్ని ఒక సంకరజాతి ఆవులో ప్రవేశపెట్టారు. ఆ విధంగా ప్రవేశపెట్టిన పిండం డిసెంబర్ 15 న ఆరోగ్యవంతమైన గిర్ జాతి ఆడ పెయ్యకు జన్మనిచ్చింది. రైతులు ఇలాంటి సరోగసి పద్ధతి ద్వారా విభిన్న జాతుల ఆవుల ఉత్పత్తి వైపు దృష్టి సారించాలని కోరుతున్నారు పశువైద్యాధికారులు. సహజంగా ఆవు తన జీవితకాలంలో ఎనిమిది నుండి పది దూడలకు మాత్రమే జన్మనివ్వగలదు. కానీ ఈ సరోగసి విధానం ద్వారా సుమారు 50 నుండి 60 దూడల వరకు జన్మనివ్వగలదు. ఇలాంటి ప్రక్రియ చేసేందుకు ఇద్దరు పశువైద్యులు కూడా ప్రత్యేక శిక్షణ పొందారు.

**అద్దెగర్భంతో ఆవు జనన ప్రక్రియ ఎలా?**

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వైద్యులు వినూత్న ప్రయోగం చేసి విజయవంతంగా అద్దె గర్భంతో గిర్ జాతి ఆవుకు జన్మనిచ్చారు. చింతల దీవిలో ఉన్న నేషనల్ కామధేను ప్రాజెక్టు వారి వద్ద ఉన్న మేలు జాతి సాహివాల్, గిర్ మరియు ఒంగోలు జాతి ఆవు నుండి ముందుగా అండాలను సేకరించారు. ఆ అండాలను ఇన్విట్రో ఫెర్టిలైజేషన్ ద్వారా మేలు జాతి ఆంబోతు వీర్యంతో ఫలదీకరణ చేశారు. అలా ఏడు రోజులు ప్రయోగశాలలో శాస్త్రీయ విధానంలో ప్రక్రియ చేసి పిండలుగా మార్చి అనంతరం ఆ పిండాలను ధ్రువ నత్రజనిలో భద్రపరిచారు. అలా భద్రపరిచిన పిండాలను ఎదకు వచ్చిన ఒక సంకర జాతి ఆవును ఎంపిక చేసి ఆ ఆవులో ప్రవేశపెట్టారు. అలా ప్రవేశపెట్టిన తరువాత సహజసిద్ధంగానే తొమ్మిది నెలలకు సంకరజాతి ఆవు గిర్ జాతి ఆవుకు జన్మనిచ్చింది.

## పార్లమెంట్ వద్ద ఉద్రిక్తత.. బీజేపీ ఎంపీని తోసేసిన రాహుల్ గాంధీ.. తలకు గాయం..




**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 19:.**అమిత్ షా రాజ్యసభ స్పీచ్‌పై పార్లమెంట్ ఆవరణలో పెద్ద ఎత్తున నిరసన జరుగుతోంది. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు సమాజ్‌వాదీ పార్టీ, ఆప్‌కి చెందిన ఎంపీలు అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ అబద్ధాలను ప్రచారం చేస్తోందని, ఎడిటెడ్ వీడియోను ప్రచారం చేస్తోందని, నిజానికి అంబేద్కర్‌ని అవమానపరిచింది కాంగ్రెస్ పార్టీనే అని బీజేపీ ఎదురుదాడికి దిగింది. ఇదిలా ఉంటే, గురువారం పార్లమెంట్ కమర్ దావర్(గేటు) వెలుపల జరిగిన గొడవలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగిని తోసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఎంపీ సారంగి తలకు గాయమైన వీడియోలు వైరల్‌గా మారాయి. అయితే, ఈ ఆరోపణలపై రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. నిజానికి బీజేపీ ఎంపీల బృందమే తమను తరిమికొట్టి, బెదిరింపులకు పాల్పడిందని, కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గేను కూడా బెదిరించారని రాహుల్ గాంధీ విలేకరులతో అన్నారు. "నేను లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించాను. కానీ బీజేపీ ఎంపీలు నన్ను అడ్డుకునేందుకు ప్రయత్నించాను. వారు నన్ను దూరంగా నెట్టివేసి, బెదిరించారు. తమకు పార్లమెంట్‌లోకి వెళ్లే హక్కు ఉంది" అని ఆయన అన్నారు. తనపైకి ఓ వ్యక్తిని రాహుల్ గాంధీ నెట్టాడని, అతను తనపై పడటంతో తలకు గాయమైనట్లు బీజేపీం ఎంపీ సారంగి చెప్పారు. "నాపై పడిన ఎంపీని రాహుల్ గాంధీ నెట్టారు. ఆ తర్వాత నేను కింద పడిపోయాను. నేను మెట్ల వద్ద నిలబడి ఉండగా రాహుల్ గాంధీ వచ్చిన నాపైకి ఎంపీని తోసేశాడు." అని ఆయన చెప్పారు. గాయపడిన ఎంపీని అధికారులు ఆస్పత్రికి తరలించారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
'చూసి ముర్వాలె'
శుక్రవారం 20 -12-2024



# టాలీవుడ్‌లో విషాదం..
# 'బలగం మొగిలయ్య' కన్నుమూత..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 19:** ఇటీవల వచ్చిన సూపర్ హిట్ సినిమా బలగం క్లైమాక్స్ లో తన బుర్రకథతో పాడిన పాటతో ప్రేక్షకులను మెప్పించాడు మొగిలయ్య. ఎన్నో ఏళ్లుగా మొగిలయ్య -%తన భార్య కొమురమ్మ బుర్రకథలు చెప్పుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. బలగం సినిమాతో వీరికి మంచి పేరు వచ్చింది. తాజాగా గురువారం ఉదయం మొగిలయ్య కన్నుమూశారు.గత కొన్నేళ్లుగా కిడ్నీ సంబంధిత సమస్యలతో పాటు పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మొగిలయ్య వరంగల్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నాడు. చికిత్సకు కూడా డబ్బులు లేకపోవడంతో గతంలో బలగం డైరెక్టర్ వేణు, గత ప్రభుత్వం వీరికి ఆర్థిక సహాయం చేసారు. చికిత్స తీసుకుంటూనే మొగిలయ్య కన్నుమూశారు.దీంతో పలువురు బుర్రకథ కళాకారులు, సినీ ప్రముఖులు బలగం మొగిలయ్యకు నివాళులు అర్పిస్తున్నారు.




# మోహన్ బాబు దుబాయ్ పారిపోయాడు..
# ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వద్దు.. హైకోర్టులో విచారణ..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 19:** ఇటీవల మంచు మనోజ్ వర్సెస్ మంచు విష్ణు గొడవల నేపథ్యంలో మోహన్ బాబు ఇంటికి జర్నలిస్టులు వెళ్లగా మోహన్ బాబు కోపంగా ఓ జర్నలిస్ట్ పై దాడి చేసాడు. అతనికి తీవ్ర గాయాలవడంతో అతను ప్రస్తుతం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనలో ఇప్పటికే మోహన్ బాబు పై కేసు నమోదు అయింది. ఇటీవలే మోహన్ బాబు ఆ జర్నలిస్ట్ ని హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించాడు.జర్నలిస్ట్ లపై దాడి కేసులో మోహన్ బాబు ముందస్తు బెయిల్ కి అప్లై చేయడంతో నేడు హైకోర్టు విచారణ జరిపింది. జర్నలిస్ట్ తరపున న్యాయవాది వాదిస్తూ.. అటెంప్ట్ టూ మర్డర్ కేస్ పెట్టడంతో హాస్పిటల్ లో ఉన్న జర్నలిస్ట్ ను మోహన్ బాబు కలిశాడు. మోహన్ బాబు చాలా ఇన్ఫ్లుయెన్స్ చేయగల వ్యక్తి, ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వద్దు. అరెస్టు భయంతో మోహన్ బాబు దుబాయి పారిపోయాడు అని అన్నారు.దీనికి కౌంటర్ గా మోహన్ బాబు తరుపున వాదించిన న్యాయవాది.. మోహన్ బాబు దుబాయ్ పారిపోలేదు. సోమవారం వరకు అరెస్ట్ చేయకుండా రిలీఫ్ ఇవ్వాలని అని కోరాడు. అయితే మోహన్ బాబు ఇక్కడే ఉన్నాడు అన్న విషయాన్ని అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని, కౌంటర్ దాఖలు చేశాకే తీర్పు ఇస్తామని మోహన్ బాబు అడ్వకేట్ కు హై కోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేశారు.

# నేడు 'ముఫాసా' రిలీజ్.. మహేష్ పోస్ట్..
# థియేటర్స్ వద్ద ఫ్యాన్స్ హంగామా.. వాయిస్ కే ఈ రేంజ్ రచ్చ..




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 19:** హాలీవుడ్ సూపర్ హిట్ సినిమా ది లయన్ కింగ్ కి ప్రీక్వెల్ గా వస్తున్న ముఫాసా రేపు రిలీజ్ కానుంది. అయితే తెలుగులో ఈ సినిమాలోని మెయిన్ లీడ్ ముఫాసా సింహం పాత్రకు మహేష్ బాబు వాయిస్ ఇచ్చారు. ముఫాసా సినిమాకు మహేష్ సోషల్ మీడియాలో కూడా ప్రమోషన్స్ చేస్తున్నారు. దీంతో ఈ సినిమా మీద తెలుగులో మంచి హైప్ రావడమే కాక ఫ్యాన్స్ అయితే ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు.ఇక నేడు ముఫాసా రిలీజ్ అవుతుండటంతో మహేష్ బాబు తన సోషల్ మీడియాలో.. ముఫాసాకు వాయిస్ ఇవ్వడం ఒక అద్భుతమైన అనుభవం. ఇది ఎప్పుడూ నా మనసుకు హత్తుకుంటుంది. మీరు కూడా నాలాగే డిస్నీ ముఫాసా చూసేటప్పుడు మంచి అనుభవాన్ని పొందుతారని భావిస్తున్నాను అని పోస్ట్ చేసారు. దీంతో మహేష్ పోస్ట్ వైరల్ అవ్వగా ఫ్యాన్స్ సినిమా కోసం, మీ వాయిస్ వినడం కోసం వెయిటింగ్ అని కామెంట్స్ చేస్తున్నారు.

# బ్లూ శారీలో ..బ్యూటీఫుల్‌గా కృతి శెట్టి..
# క్యూటీ విత్ బ్యూటీ అంటోన్న ఫ్యాన్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 19 :** కృతి శెట్టి తన బ్యూటీఫుల్ ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. బ్లూ శారీలో అందంగా ముస్తాబై ఫోటోలకు ఫోజులిచ్చింది.



# చీరలో బిగ్‌బాస్ భామ ఇనయా సుల్తానా.. అందాల ఆరబోత

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 19:** నటి, బిగ్ బాస్ ఫేమ్ ఇనయా సుల్తానా తాజాగా బచ్చలమల్లి ప్రీ రిలీజ్ ఈవెంట్లో ఇలా చీరలో తన అందాలు ఆరబోస్తూ అభిమానులను అలరించింది.





**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 19:** సోషల్ మీడియాలో ఏ నటి ఫోటోలు, వీడియోలు షేర్ చేసినా కానీ సెన్సేషన్ అవుతుంటుంది.. మగజాతికి మత్తెక్కించేలా.. కుర్రకారుకి కిక్కిచ్చేలా.. సిల్వర్ స్ర్కీన్, స్మాల్ స్ర్కీన్ బ్యూటీస్ ఒకరిని మించి మరొకరు అందాల విందు చేస్తుంటారు..ఇప్పుడు మహారాష్ట్ర ముద్దుగుమ్మ దీక్ష నగార్కర్ ఇలా నెట్టింట సోకుల సెగలు రేపుతూ ఫాలోవర్లను పెంచేసుకుంటుంది..

# ముంబై ముద్దుగుమ్మ...
# దీక్ష ధగ ధగలు..



# మరోసారి అందంగా..
# అదరగొట్టిన మీనాక్షి చౌదరి..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 19:** మీనాక్షి చౌదరి ఇచ్చట వాహనములు నిలుపరాదు చిత్రంతో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన హర్యానా అందం. మొదట కొన్ని వెబ్ సిరీస్‌తో పాటు, సీరియల్స్‌లో నటించిన ఈ భామ ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ భామకు ప్రస్తుతం తెలుగులో వరుసగా ఆఫర్స్ వస్తున్నాయి.అయితే తాజాగా ఆమె షేర్ చేసిన పిక్స్ నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.
**RNI NO. T/TG/2024/1093..** Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com